## వెరిట్ యాప్‌తో నకిలీ మద్యానికి చెక్

◆ *ఆబ్కారీ సీఐ ఓంకార్*

పెబ్బేరు, నవంబరు 4: నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు ఒక యాప్ అందుబాటులోకి వచ్చింది! ప్రస్తుతం జరుగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నఖిలీ మద్యం మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. మనం కొనుగోలు చేసిన మద్యం అసలా, నకిలీనా గుర్తుపట్టేందుకుగానూ వెరిట్ యాప్‌ను వినియోగించాలని కొత్తకోట ఆబ్కారీ సీఐ ఓంకార్ శనివారం ప్రకటనలో తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి Verit app ను డౌన్లోడు చేసుకొని.. యాప్‌లోని స్కానర్ ద్వారా మద్యం బాటిల్ మూతపై ఉన్న స్టిక్కర్‌ను స్కాన్ చేయాలి. దీంతో ఆ మద్యం బాటిల్ ఏ మద్యం షాపునకు చెందినదో, దాని ధర, బ్యాచ్ నెంబర్‌తో సహా వివరాలు వస్తాయని ఆయన చెప్పారు. ప్రజలు విరివిగా ఈ యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. అలాగే.. అక్రమ మద్యం నిల్వలు, సరఫరా మొదలైన ఫిర్యాదులను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18004252523కి ఫోన్‌చేసి సమాచారమిస్తే, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

## పంచాయతీ రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుదర్శన్

వనపర్తి రూరల్, నవంబర్ 4: మండలంలోని పెద్దతండా పంచాయతీని ఎంపీడీవో సుదర్శన్ ఆకస్మాకంగా శనివారం సందర్శంచారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెగ్రిగేషన్ సెడ్లు, నర్సీలను సందర్శంచారు. ఎప్పటికప్పడు పంచాయతీల్లో వాటర్, దోమల నివారణ సంబంధిన చర్యలు, పారిశుధ్య పనులు చేట్టాలని పేర్కొన్నారు. అంతకుముందు రాజపేటలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో అకారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు డ్రిల్ శిక్షణ

పాలమూరు, నవంబర్ 4: స్థానిక జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 8వ తెలంగాణ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే.సింగ్ ఆధ్వర్యంలో 4వ రోజు ఎన్‌సీసీ శిక్షణ నిర్వహించారు. వార్షిక శిక్షణ శిబిరంలో ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు డ్రిల్ శిక్షణ, వ్యాయామ శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా ఆయుధ శిక్షణతోపాటు రేంజ్, గ్రూపింగ్ విధానం గురించి మ్యాప్ రీడింగ్ గురించి వివరించారు. కార్యక్రమంలో సుబేదార్ మేజర్ కుల్‌దీప్‌సింగ్, బీహెచ్‌ఎం రాజేశ్‌కుమార్, ఏఎన్‌వో రాజేశ్వరి, రామకృష్ణ, గురురాఘవేంద్ర, శంకరయ్య, కర్ణాకర్, లక్ష్మన్న, సీటీవో ఇమ్రాన్, శరణ్య, స్వాతి, శబాన, సబాసుల్తానా, పీఐ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 6న ఉమ్మడి జిల్లా జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్,నవంబర్ 4: అండర్–17, 19 ఉమ్మడి జిల్లా బాల, బాలికల ఉషూ జట్ల ఎంపికలను ఈనెల 6న నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు పాపిరెడ్డి, రమేశ్‌బాబు శనివారం తెలిపారు.

# ఓటుహక్కునువినియోగించుకోవాలి

◆ **జిల్లా సంక్షేమ శాఖ అధికారి రామమహేశ్వర్‌రెడ్డి**

వనపర్తి టౌన్, నవంబర్ 4: ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ మహిళ కళాశాల ఆవరణంలో విద్యార్థినులకు నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే ఆంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ రాజ్యాంగం ఓటుహక్కును కల్పించిందని, ప్రతికుటుంబం, ప్రతిగ్రామంలో ఓటు ప్రాముఖ్యత గురించి తెలపాలన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందనే విషయాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం మెరుగ్గా ఉందని, పట్టణ ప్రాంతాల్లో ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. దానికితోడు నేటి యువత, కొత్తగా ఓటు వేస్తున్న




ఓటరు చైతన్యంపై అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి

వారు ఈవీఎంలో జాగ్రత్తగా ఓటు వేయాలని, రిటర్నింగ్ అధికారులు చేసే పనులను కూడా వివరించారు. ఎక్కడైనా ఇబ్బందులకు గురిచేస్తే సీవిజిల్, 1950 ప్రివెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్, తాసీల్దార్ మురళి, డీసీపీవో రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

వనపర్తి టౌన్, నవంబర్ 4: క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చాటి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని డీసీఈబీ చంద్రశేఖర్, డీవైఎస్‌వో సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో, గిరిజన గురుకుల పాఠశాల మైదానంలో బాల, బాలికలకు వేర్వేరుగా క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయి అండర్–14, అండర్–17 క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ క్రీడ ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, క్రీడాకారులకు ఎంతో పోటీ ఉంటుందని, ఇందులో మెలుకువలు, నైపుణ్యాభివృద్ధి చేసుకొని మంచిగా ఆడి జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. ఈనెల 8న ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక గద్వాలలో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తిరుపతి, వెంకటేశ్వర్లు, కోచ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

మన్నన్, రాంబాబు, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

ఖిల్లాఘణపురం, నవంబర్ 4: జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించే వడ్డెరల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య అన్నారు. శనివారం మండలంలోని సల్కలాపూర్, షాపూర్ గ్రామంలో వడ్డెర సంఘం నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం నిర్వహించే వడ్డెర ఆత్మీయ సమ్మేళనానికి గ్రామగ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమ్మేళనానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జాతీయ నాయకుడు ఈశ్వర్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. సమ్మేళనంలో వడ్డెరల సమస్యలు తదితర వాటిపై పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఆత్మీయ సమ్మేళనానికి వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఈశ్వర్, యాదగిరి, పట్టణాధ్యక్షుడు గోపాల్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బీచుపల్లి, రాములు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య

## రెండోరోజు ఒక్క నామినేషన్

వనపర్తి, నవంబర్ 4: వనపర్తి నియోజకవర్గంలో రెండోరోజు ఒక నామినేషన్ దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు తెలిపారు. మొదటి రోజు శుక్రవారం నామినేషన్లు ఏవరూ దాఖలు చేయలేదని, రెండోరోజు శనివారం ఆలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తరఫున వనపర్తి నియోజకవర్గం గోపాల్‌పేట మండలం ఏదుల గ్రామానికి చెందిన కుందేళ్ల అర్జున్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసినట్లు తెలిపారు.

## బాధితుడికి ఆర్థిక సాయం

కొత్తకోట, నవంబర్ 4: మండలంలోని పాలెం గ్రామానికి చెందిన హరిజన్ చెన్నరాయుడు అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ రామకృష్ణారెడ్డి శనివారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# కంచిరావుపల్లి తండాలో కొత్త పోలింగ్ కేంద్రం

◆ *మండలంలో మొత్తం 44 కేంద్రాల ఏర్పాటు*

పెబ్బేరు, నవంబర్ 4: శాసనసభ ఎన్నికలకుగానూ పెబ్బేరు మండలంలో మొత్తం 44పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. గత ఎన్నికల వరకు మండలంలో 43 కేంద్రాలు కొనసాగగా.. మొదటిసారిగా కంచిరావుపల్లి తండాలో మరొకటి ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఈ తండావాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలోని కంచిరావుపల్లికి వచ్చి ఓటేసేవారు. పోలింగు కేంద్రానికి వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. దీన్ని




కంచిరావుపల్లిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేసిన ప్రాథమి పాఠశాల

దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం తొలిసారిగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దక్షిణ వైపు గదిలో 190వ నెంబర్ పోలింగు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంలో ఓటర్లకు మౌలిక వసతులు కూడా కల్పించారు. గ్రామంలో మొత్తం 345మంది ఓటర్లున్నారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం కంచిరావుపల్లి తండా పంచాయతీగా ఏర్పాటైంది. అంతకుముందు కంచిరావుపల్లి పంచాయతీకి శివారు గ్రామంగా ఉండేది. తమ గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### *పెబ్బేరులో 11 పోలింగ్ కేంద్రాలు*

మండల కేంద్రంలో అత్యధిక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఇక్కడ 11కేంద్రాలుండగా, ఇదే మున్సిపాలిటీ పరిధిలోకే వచ్చే చెలిమిల్లలో 3ఏర్పాటు చేశారు. కంచిరావుపల్లిలో 3, తోమాలపల్లెలో 1, శాఖాపురంలో 3, రాంపురంలో 1, రంగాపురంలో 3, బున్యాదిపురంలో 1, సూగూరులో 2, కొత్తసూగూరులో 1, జనుంపల్లిలో 1, పెంచికలపాడులో 1, బూడిదపాడులో 1, అయ్యవారిపల్లెలో 2, తిప్పాయిపల్లెలో 1, గుమ్మడం తండాలో 1, గుమ్మడంలో 4, యాపర్లలో 2, పాతపల్లిలో 1 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కొన్నిచోట్ల రెండు గ్రామాలకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# నర్సరీలో మొక్కలపై జాగ్రత్తలు తీసుకోవాలి

◆ *ఎంపీడీవో విజయ్‌కుమార్*

ఖిల్లాఘణపురం, నవంబర్ 4: గ్రామాల్లో నర్సరీలలో మొక్కల ఏర్పాటు, పెంచుతున్న మొక్కలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని దొంటికుంటతండా, రుక్కన్నపల్లిలో ఆయన పర్యటించి నర్సరీ, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో మొక్కలపై జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం, సాయంత్రం వేళలో మొక్కలకు నీరు పట్టాలన్నారు. అదేవిధంగా హరిత హారం మొక్కలు నాటే కార్యక్రమంలో నాటిన మొక్కలను సంక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా అధికారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ర్సరీ ఏర్పాటును పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయ్‌మార్